711) మంగళకౌశి/కురంజి

ప॥ ఆడరో పాడరో అప్సరోగణము । వీడెము లిందరో విభవము నేడు ॥

చ॥ కమలారమణుని కళ్యాణమునకు । తమినదె గరుడధ్వజ మెసగె ।
తెమలుచు మ్రోసెను దివ్యదుందుభులు । గమనించరో దివిగల దేవతలు ॥

చ॥ వెలయగ లక్ష్మివిభుని పెండ్లికిని । బలసి అంకురార్పణ మదివో ।
కలగొన నిచ్చేరు గంధాక్షతలవే । చెలగి కైకొనరో శ్రీవైష్ణవులు ॥

చ॥ బడి శ్రీవేంకటపతికి శ్రీసతికి । అడరిన తలబాలందె నిదె ।
నడచి పరుషలు నానా ముఖముల । ముడుపులు చదువరో ముయిగా నరులు ॥